సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 308 పేజీలు: 6 సోమవారం 24 -3-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



2లో

## నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం

దాదాపు రూ.5,400 కోట్లతో 2025-26 బడ్జెట్

## ప్రాంతీయ భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు

కృత్రిమ మేధతో అనువాదం

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడి



2లో

## ఇ'షాన్‌దార్' రైజర్స్

తొలి 42 బంతుల్లో 100 పరుగులు... 87 బంతుల్లో 200 పరుగులు... ఇక మిగిలింది 300 లక్ష్యమే... ఐపీఎల్‌లో 300 పరుగులు సాధ్యమా అనే ప్రశ్నకు జవాబిచ్చేలా ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు దానిని ఈసారి అందుకోలేకపోయినా దాదాపు చేరువగా వచ్చింది. తమ అత్యధిక టీమ్ స్కోరుకు ఒక పరుగు మాత్రమే తక్కువ చేసి ఐపీఎల్ టోర్నీ చరిత్రలో రెండో అత్యధిక స్కోరును తమ పేరిటే లిఖించుకుంది. మారింది సీజన్ మాత్రమే తాము కాదు అంటూ సన్‌రైజర్స్ బ్యాటర్లు చెలరేగిపోయారు.




4లో



# 175 నియోజకవర్గాల్లో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు

సత్తెనపల్లి, సీఎం చంద్రబాబు నాయకత్వంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో పీపీపీ పద్ధతిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆదివారం పల్నా డు జిల్లా సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో అదనపు భవనాన్ని ఆయన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలసి ప్రారంభించారు. సత్తెనపల్లిలోని రాజుపాలెం మండలంలో వంద పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో 300 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల ను త్వరలో భర్తీ చేసి, డాక్టర్ల కొరత తీరుస్తామన్నారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య సేవలు అందిస్తోందన్నారు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్



### భూసేకరణ, నిధుల వివరాలు సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశం

### సీతారాముల కల్యాణానికి రావాలంటూ సీఎం రేవంత్‌కు మంత్రి సురేఖ ఆహ్వానం

హైదరాబాద్: భద్రాచలం దేవస్థానం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలంటూ అధికారులను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానంలో ఏప్రిల్ 6న నిర్వహించే శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలంటూ ముఖ్యమంత్రిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ అర్చకులు, అధికారులు ఆహ్వానించారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎంను ఆయన నివాసంలో కలిసిన వారు.. ఆహ్వా న పత్రాన్ని అందించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మలనూ ఆహ్వానించారు. అనంతరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను సీఎం, మంత్రులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. భద్రాచలం ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను

- మిగతా 2వ పేజీలో



## నేను కేసీఆర్ అంత మంచోణ్ణి కాదు

- రాసి పెట్టండి.. ఏ ఒక్కర్నీ వదిలేది లేదు
- మళ్లీ మన రాజ్యం వస్తుంది
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం
- వరంగల్‌లో రజతోత్సవ సభతో సన్నాసుల నోళ్లు మూతపడాలి

కరీంనగర్ :'కాంగ్రెసను గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ.. నిర్బంధం.. సోషల్ మీడియాలో పోస్టు పెట్టగానే కేసులు పెడుతున్నారు! మళ్లీ మన రాజ్యం వస్తుంది.. నేను కేసీఆర్ అంత మంచివాణ్ణి కాదు.. రాసిపెట్టండి. ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు. విదేశాలకు వెళ్లిన వారిని సైతం వదిలేది లేదు' అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

## జస్టిస్ వర్మపై దర్యాప్తు... కీలక దశకు

- మార్చి 15నే సీజేఐ దృష్టికి డబ్బు కట్టల విషయం
- జస్టిస్ వర్మకు మూడు ప్రశ్నలు వేసి లిఖితపూర్వక సమాధానాలు రాబట్టాలని సూచించిన సీజేఐ
- ఆర్నెల్ల కాల్ రికార్డులూ తీసుకోవాలని సూచన
- మొబైల్‌ఫోన్లు పారేయవద్దని, వాటిలో డేటా డిలీట్
- చేయొద్దని జస్టిసవర్మకు సూచించాలని ఆదేశం
- ఆ గది నా ఇంట్లో భాగం కాదు.. ప్రాంగణంలో ఉంది
- ఇది నా ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర: జస్టిస్ వర్మ
- ఇప్పటికీ మాకు ఆ ప్రాంతంలో కాలిన నోట్లు
- దొరుకుతున్నాయి.. పారిశుధ్య కార్మికుల వెల్లడి

2లో





## సొ'రంగం' వదిలేస్తారా?

**నెల రోజులైనా కానరాని గల్లంతైన కార్మికుల జాడ**

**ఇప్పటివరకు ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన చోటుకు పక్కనే తవ్వకాలు**

**ఇక మిగిలింది సరిగ్గా ప్రమాదం జరిగిన చోట తవ్వకాలు జరపడమే**

**అక్కడ తవ్వితే మళ్లీ సొరంగం కూలుతుందనే భయాందోళనలు**

**నేడు సీఎం నేతృత్వంలో సమీక్ష.. సహాయక చర్యల కొనసాగింపుపై నిర్ణయం!**

నాగర్‌కర్నూల్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం సరిగ్గా ఎక్కడ కుప్పకూలిందో అక్కడ తవ్వకాలు జరిపేందుకు అవకాశాలు లేవా?.. సహాయక చర్యల్లో పాల్గొంటున్న కొందరు అధికారులు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమిస్తున్నారు. ఇప్పటివరకు సొరంగం పైకప్పు కూలిన ప్రాంతం నుంచి పక్కకు కొట్టుకువచ్చిన బండరాళ్లు, మట్టి, బురద, తుక్కును

# నేను కేసీఆర్ అంత మంచోణ్ణి కాదు



(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఇప్పుడు ఎవడు పడితే వాడు.. భూమికి జానెడు.. మూడు ఫీట్ల ఎత్తున్నోడు ఎగిరెగిరి పడుతూ కేసీఆర్ గురించి మా ట్లాడుతున్నారని మండిపడ్డారు. వారి రంగంతా బయటపడుతుందని, ప్రజలు ఉరికించి కొట్టే రోజులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, ఏ రైతును కదిలించినా కళ్ల నుంచి నీళ్లు వస్తున్నాయని, కేసీఆర్ ఉన్నపుడే బాగుండేదంటున్నారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగరడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలని బీజేపీ చూస్తోందని, దానివల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయని, అందులో మూడు ముఖ్యమైనవి అసూయ, ద్వేషం, ఆశ అని అ న్నారు. కేసీఆర్ సీఎం అయిన రోజున 5 లక్షలు ఉన్న ఎకరం భూమి ధర.. ఆయన దిగిపోయే రోజు 50 లక్షలకు చేరిందన్నారు. కేసీఆర్ పాలనలో స్థానిక నాయకు లు ఇల్లు, కారు కొనుక్కుంటే ఆ సంపాదన ను చూపించి మంత్రు లు, కేసీఆర్, కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని కాంగ్రెస్, బీ జేపీలు ప్రజల్లో అసూ య కలిగించే ప్రచారం చేశాయని విమర్శించారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చించే సత్తా లేక దొర అంటూ ఆయనను కలవడం కష్టమని, ఫామ్‌హౌసలో దోచుకున్న సంపద దా చుకున్నాడని ద్వేషం పెంచారన్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలతో ప్రజల్లో ఆశలు రేపి... అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలో ఉండగా కొన్ని తప్పులు, లోపాలు జరిగాయని, వాటిని సరిదిద్దుకుంటామని చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో పార్టీ రజతోత్సవాలను బీఆర్ఎస్ ఖతమైందన్న సన్నాసుల నోళ్లు మూతపడేలా జరుపుకొందామని ఆయన అన్నారు.

**బీఆర్ఎస్ కార్యకర్త బైక్ ఢీకొని మహిళా కానిస్టేబుల్‌కు గాయాలు**

కరీంనగర్ క్రైం: కేటీఆర్ పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో చేపట్టిన బైక్ ర్యాలీలో పుల్ల శ్రీకాంత్ అనే బీఆర్ఎస్ కార్యకర్త బుల్లెట్ అదుపుతప్పి గుండాల పద్మజ అనే కానిస్టేబుల్‌పైకి దూసుకెళ్లడంతో ఆమె గాయపడింది. ఆమె పాదంలో ఎముక విరిగింది. పోలీసులు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశారు. కేటీఆర్ ఆస్పత్రికి వెళ్లి పద్మజను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

# సొ'రంగం' వదిలేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

తొలగించారు. ఇక సొరంగం ఎక్కడైతే కూలిందో అక్కడ శిథిలాలను తొలగించాల్సి ఉండగా, అక్కడ తవ్వకాలు జరిపితే మళ్లీ సొరంగం కుప్పకూలి సహాయక సిబ్బందికి ప్రమాదం వాటిల్లవచ్చనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సహాయక చర్యలు కొనసాగించాలా? లేక నిలుపుదల చేయాలా? అన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. మొత్తం 12 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాల్గొంటుండగా, వారికి తోడుగా రాడార్లు, డ్రోన్లు, రోబోలు, ఎక్సవేటర్లను వాడినా ఆశించిన ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉన్నత స్థాయి సమీక్షలో సహాయక చర్యల కొనసాగింపుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**నెలరోజులు గడిచినా..**

ఎమ్మార్పి%-%ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట (ఇన్‌లెట్) వద్ద నుంచి 13.94 కిలోమీటర్ల లోపలి వరకు సొరంగం%-%1 తవ్వకాలు పూర్తయ్యాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)తో తవ్వకాలను అక్కడి నుంచి ముందుకు కొనసాగిస్తుండగా గత నెల 22న సొరంగం పైకప్పు కూలి 8 మంది కార్మికులు/ఉద్యోగులు గల్లంతైన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగి నెల రోజులు గడిచిపోగా ఇప్పటివరకు ఒక కార్మికుడి మృత దేహాన్ని మాత్రమే వెలికితీయగలిగారు. భూగర్భంలో 400 మీటర్ల దిగువన సొరంగాన్ని నిర్మిస్తున్నారు. దీంతో పైకప్పు కూలినప్పుడు భారీ పరిమాణంలో బండరాళ్లు, మట్టి, శిథిలాలు ప్రమాద స్థలానికి రెండువైపులా గుట్టల్లా ఏర్పడ్డాయి. బయటికి వెళ్లే మార్గం వైపు పేరుకుపోయిన శిథిలాల తొలగింపు పనులు మాత్రమే చేపట్టగా, శనివారం నాటికి కార్మికుల ఆచూకీకి సంబంధించి డీ1 నుంచి డీ2గా గుర్తించిన ప్రాంతాల వరకు తవ్వకాలు పూర్తయ్యాయి. దీంతో ఆదివారం కన్వేయర్ బెల్ట్ నుంచి డీ2 ప్రాంతం దిశగా తవ్వకాలు ప్రారంభించారు. ఈ ప్రాంతాల్లో తవ్వకాలు కొంత ప్రమాదకరమైనా కొన్ని జాగ్రత్తలు తీసుకుని సింగరేణి రెస్క్యూ బృందాలు సాహసించి పనులు కొనసాగిస్తున్నాయి.

**కూలిన చోట శిథిలాల కిందే మిగతా కార్మికులు!**

కేరళ నుంచి రప్పించిన కడావర్ డాగ్స్ పసిగట్టిన ప్రాంతాలన్నింటిలో తవ్వకాలు పూర్తి చేయగా, డీ2 ప్రాంతంలో ఓ మృతదేహం లభ్యమైంది. మిగిలిన ప్రాంతాల్లో తవ్వకాలు జరిపినా ఇతర కార్మికుల జాడ తెలియరాలేదు. దీంతో గల్లంతైన మిగతా కార్మికులు కచ్చితంగా సొరంగం కూలిన ప్రాంతంలో భారీ బండరాళ్లు, బురద, మట్టి శిథిలాల కిందే ఉండవచ్చని సహాయ చర్యల్లో పాల్గొంటున్న అధికారులు అనుమానిస్తున్నారు. అయితే అక్కడ తవ్వకాలు జరిపితే సొరంగానికి పైన 400 మీటర్ల వరకు ఉన్న బండరాళ్లు, మట్టి మళ్లీ కూలి పడతాయా అనే ఆందోళన వ్యక్తం అవుతోంది. సొరంగానికి రక్షణలో భాగంగా కాంక్రీట్ సెగ్మెంట్లతో లైనింగ్ చేశారు. అయితే డీ1 ప్రాంతం నుంచి ఆవలి వైపు ఏర్పాటు చేసిన ఓ కాంక్రీట్ సెగ్మెంట్‌కి పగుళ్లు వచ్చాయి. రెండు వైపులా పేరుకుపోయిన ఉక్కు, ఇతర శిథిలాలు సపోర్టుగా ఉండడంతో ప్రస్తుతానికి ఆ సెగ్మెంట్ కూలిపోకుండా ఉంది. ఒక వేళ శిథిలాలను తొలగిస్తే వెంటనే దానితో పాటు సొరంగం కుప్పకూలే ప్రమాదం ఉంటుందని, సహాయక సిబ్బంది ప్రాణాలకు ముప్పు వాటిల్లవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే సహాయక చర్యలు ఒకట్రెండు రోజులు నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలనే భావనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

# జస్టిస్ వర్మపై దర్యాప్తు... కీలక దశకు

న్యూఢిల్లీ, మార్చి 23: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారానికి సంబంధించి.. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన నివేదిక ద్వారా పలు కీలక అంశాలు బయటపడ్డాయి! ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఈ వ్యవహారం గురించి మార్చి 15 సాయంత్రం తెలియగా.. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆయన ఈ విషయాన్ని సుప్రీం సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా దృష్టికి తీసుకెళ్లారు. శనివారం రాత్రి పొద్దుపోయాక సుప్రీంకోర్టు అప్‌లోడ్ చేసిన 25 పేజీల డాక్యుమెంట్‌లో రెండో పేజీలోనే ఈ విషయం స్పష్టంగా ఉంది. జస్టిస్ వర్మ ఇంటి ప్రాంగణంలోని స్టోర్‌రూమ్‌లో సగం తగలబడిపోయిన డబ్బు కట్టలున్న నాలుగైదు గోనెసంచులున్నట్టు ఢిల్లీ పోలీసు కమిషనర్ ఇచ్చిన నివేదిక, సీజేఐకి ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఇచ్చిన నివేదిక, వారి మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు, ప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లో డబ్బుకట్టలున్న ఫొటోలు, వీడియో లింకుతో సహా.. మొత్తం 25 పేజీల పీడీఎఫను సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ఇందులో జస్టిస్ ఉపాధ్యాయసీజేఐకి ఇచ్చిన నివేదికలో పలు కీలక విషయాలు ఉన్నాయి.మార్చి 15 సాయంత్రం 4.50 గంటల సమయంలో లఖ్‌నవూలో ఉన్న తనకు వెల్లడించారని తెలిపారు. అదే రోజు తాను ఆ విషయాన్ని సీజేఐ దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్నీ అందులో ప్రస్తావించారు. ప్రమాదం జరిగిన రోజు జస్టిస్ వర్మ వ్యక్తిగత కార్యదర్శి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశారని.. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయలేదని జస్టిస్ ఉపాధ్యాయ స్పష్టం చేశారు. అగ్నిప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లోకి ఎవరో బలవంతంగా ప్రవేశించిన ఆనవాళ్లేవీ లేవని.. జస్టిస్ వర్మ కుటుంసభ్యులకు, పనివారికి మాత్రమే దాంట్లోకి ప్రవేశం ఉందని తేల్చిచెప్పారు. ఆ గదికి తాళం కూడా ఉందన్న విషయాన్ని.. 15వ తేదీ ఉదయం ఆ గది నుంచి సగం కాలిన వస్తువులు, ఇతర వ్యర్థాలను తొలగించిన విషయాన్ని.. అక్కడున్న సెక్యూరిటీ గార్డ్



ధ్రువీకరించాడని వెల్లడించారు. ఘటనాస్థలికి వెళ్లి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తనకు కేటాయించిన రిజిస్ట్రార్ కమ్ సెక్రటరీని ఆదేశించానని.. లఖ్‌నవూ నుంచి వచ్చాక, 16వ తేదీన తాను స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించానని చెప్పారు. అనంతరం సీజేఐని కలిసి వివరాలు సమర్పించినట్టు వెల్లడించారు. సీజేఐ ఆదేశాల మేరకు జస్టిస్ యశ్వంత్ వర్మతో ఫోన్‌లో మాట్లాడానని, 17వ తేదీన ఉదయం 8.30 గంటల సమయంలో ఆయన తనను కలిశారని చెప్పారు. "మంటలు చెలరేగిన స్టోర్ రూమ్‌లో పనికిరాని వస్తువులు, పాడైపోయిన గృహపకరణాలు, పాత ఫర్నిచర్, పరుపుల వంటివాటిని పడేస్తాం. పనివారికి, తోటపని చేసేవారికి కొన్ని సందర్భాల్లో సీపీడబ్ల్యూడీ (కేంద్ర ప్రజాపనుల విభాగం) సిబ్బందికి కూడా ఆ గది అందుబాటులో ఉంటుంది" అని జస్టిస్ వర్మ తనకు చెప్పినట్టు వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ తనకు వాట్సాప్ ద్వారా షేర్ చేసిన ఫొటోలు, వీడియోలను (సగం కాలిన నోట్ల కట్టల తాలూకూ) చూపించగా.. అదంతా తనపై జరుగుతున్న కుట్రగా జస్టిస్ వర్మ పేర్కొన్నారని వివరించారు. 20వ తేదీన ఆ ఫొటోలు, వీడియోలను సీజేఐకి పంపినట్టు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న ప్రతిపాదన గురించి తనకు సీజేఐ నుంచి సమాచారం వచ్చిందని, అందుకు తాను అంగీకరించానని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వివరాలు, జస్టిస్ వర్మ స్పందన, పోలీసు కమిషనర్ ఇచ్చిన నివేదిక, తాను జరిపిన విచారణ ప్రకారం.. ఆ గదిలోకి పనివారు, తోటపనివారు, కుటుంబసభ్యులు, సీపీడబ్ల్యూడీ సిబ్బందికి తప్ప బయటివారెవరికీ ప్రవేశం లేదని తేల్చిచెప్పారు. ప్రాథమిక ఆధారాలు ఉన్నందున ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు అవసరమని అభిప్రాయపడ్డారు.

# నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం

తిరుమల, : టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరుగనుంది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో సభ్యులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గతేడాది రూ. 5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే సిద్ధం చేసిన 30కి పైగా అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించడంతో పాటు ముడిసరుకుల కొనుగోళ్లు, ఇంజనీరింగ్ పనులకు నిధుల కేటాయింపులపైనా సమావేశంలో తీర్మానాలు చేయనున్నారు. సీఎం సూచన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం నూతన ట్రస్టు ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ డిపాజిట్లను జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిపుణుల కమిటీ సిఫారసులపైనా చర్చించనున్నారు. ఇక వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించనున్నారు. అలిపిరిలో కొండలను అనుకుని ప్రైవేటు నిర్మాణాలు లేకుండా టెంపుల్ కారిడార్‌గా చేసే అంశంపైనా నిర్ణయం తీసుకోనున్నారు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని ఆదేశించారు. అనంతరం దేవస్థానం రామాయణ పారాయణదారుడు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు రచించిన తెలుగు కావ్య ప్రబంధ కథలు గ్రంథాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలుగులో ఎంతో మంచి గ్రంథాన్ని రా శారని కృష్ణమాచార్యులును ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, దేవాదా య శాఖ ముఖ్య కార్యదర్శి శైల జా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**రహీం ఆగాఖాన్‌కు సీఎం అభినందనలు..**

షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా, ఆగాఖాన్ డెవల్‌పమెంట్ నెట్‌వర్క్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రహీం ఆగాఖాన్‌కు సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, అభివృద్ధి కోసం ఆగాఖాన్ నెట్‌వర్క్ చేస్తున్న కృషి ఎంతో అమూల్యమైందని ఓ ప్రకటనలో కొనియాడారు. రహీం ఆగాఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి ఆగాఖాన్ నెట్‌వర్క్ సహకారం మరింత పెరగాలని సీఎం ఆకాంక్షించారు.

# ప్రాంతీయ భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు

న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు తీర్పులను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతో అనువదించే ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్)ల సహకారంతో కోర్టులో జరిగే వాదనలు, తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువదించే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. నేషనల్ ఇన్‌ఫర్మటిక్ సెంటర్ (ఎన్ఐసీ) ఇందులో కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంటులో ఇటీవల మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. తెలుగుతోపాటు అస్సామీ, బెంగాలీ, గారో, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, ఖాసీ, కొంకణి, మలయాళం, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంథాలీ, తమిళం, ఉర్దూల్లోకి అనువదిస్తున్నట్టు వివరించారు. ఇందుకోసం సుప్రీంకోర్టు రిజిస్ట్రీ.. ఐఐటీ%-%మద్రాసు సహకారం తీసుకుంటోందని తెలిపారు. అనువాదాలకు సంబంధించిన నమూనాలను 200 మంది అడ్వకేట్ ఆన్ రికార్డు(ఏవోఆర్)లకు అందించామని పేర్కొన్నారు. వాటిపై వారి అభిప్రాయాలను కోరామని తెలిపారు. ఏఐ సాంకేతికతను కేవలం కోర్టులోని వాదనలు, తీర్పుల అనువాదానికి మాత్రమే పరిమితం చేస్తున్నామని, న్యాయ నిర్ణయంలో ఎటువంటి పాత్ర ఉండబోదని స్పష్టం చేశారు.

# విపక్షాలవి అవకాశవాద రాజకీయాలు



హైదరాబాద్,:కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్‌లవి అవకాశవాద రాజకీయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కాకున్నా, దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక భాష, ప్రాంతం పేరిట దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడి మాట్లాడటం చూస్తుంటే వారి నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. దేశంలో లేని సమస్యను సృష్టించి.. బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. హిమాచల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే అధికారమని స్పష్టం చేశారు. దక్షిణాదిన బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్‌లు కుట్ర పన్నాయని ఆరోపించారు. కుటుంబ, కుంభకోణ, అవినీతి పార్టీలు ముఠాగా ఏర్పడి మోదీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. "డీలిమిటేషన్‌పై కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. డీలిమిటేషన్ జరగాలంటే దేశవ్యాప్తంగా ముందుగా జనగణన జరగాలి. డీలిమిటేషన్‌పై కమిటీ ఏర్పాటు కావాలి. అన్ని రాష్ట్రాల్లో ఆ కమిటీ అభిప్రాయాలు తీసుకోవాలి. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర కీలకం. ఏమీ జరగక ముందే ఏదో జరిగిపోతోందంటూ సీఎం రేవంత్, కేటీఆర్‌లు ఒకే సమావేశంలో మాట్లాడటం విడ్డూరం. ఎన్నికల హామీలు, గ్యారెంటీల అమలుపై సీఎం రేవంత్ దృష్టిపెట్టాలి. కేంద్రంపై, డీలిమిటేషన్‌పై విమర్శలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తగ్గదని గుర్తుంచుకోవాలి. పార్లమెంటు ఎన్నికల ముందు కూడా ఇవే పార్టీలు బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని తప్పుడు ప్రచారం చేశాయి. డీలిమిటేషన్ చేసినపుడు కేంద్రం దేశంలోని అన్ని ప్రాంతాలకూ సమన్యాయం చేస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సయోధ్య కోసం మజ్లిస్ ప్రయత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయకుండా ఉండేందుకు ఈ పార్టీలు డీలిమిటేషన్ అంశాన్ని వివాదాస్పదం చేస్తున్నాయి.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం ప్రజల
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
సోమవారం 24-3-2025



# నాటి అమరుల త్యాగాలను వృధా కానివ్వం : పీవీ శేషయ్య



కనిగిరి అస్త్రం ప్రతినిధి : స్వాతంత్ర ఉద్యమ కాలంలో దేశం కోసం రక్తం చిందించిన, నాటి అమరుల త్యాగాలను వృధా కానివ్వమని, వారి వారసత్వాన్ని కొనసాగిద్దామని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పివి శేషయ్య అన్నారు. నేడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కనిగిరిలో జరిగిన విద్యార్థినుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు దేశం నందలి విలువైన సంపదను బ్రిటిష్ కు తరలిస్తూ, ఈ దేశ ప్రజల హక్కులను కాలరాస్తూ, ప్రజలపై దారుణమైన అణిచివేతకు పాల్పడిన బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి ఎందరో త్యాగధనులు అతి పిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించారన్నారు. లాహోర్, పెషావర్, మీరట్, కాన్పూర్ కుట్ర కేసులలో అనేక మందిని ఇరికించి దేశభక్తులను ఉరితీయడం జరిగిందన్నారు. ప్రజలు పాల్గొన్న అనేక ఉద్యమాలను బ్రిటిష్ వారు కర్కశంగా అణచివేతకు పాల్పడినా కుల మతాలకు అతీతంగా భారత ప్రజలు ఒక్కటై, బ్రిటిష్ నిర్బంధాన్ని ఎదిరించి సంపూర్ణ స్వాతంత్రాన్ని 1947లో సాధించడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు కావస్తున్నా స్వాతంత్ర ఫలాలు సామాన్య ప్రజానీకానికి దక్కలేదన్నారు. సంపద కేంద్రీకరణ,అసమానతలు, ధరల పెరుగుదల, అంతులేని అవినీతి ,నిరుద్యోగము, ప్రజలపై హింస, వలసలు,ఆహార కొరత ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజలను సంఘటితం కాకుండా నిరంతరం కులమత విద్వేషాలను రగిలిస్తూ, నాడు విభజించు పాలించు అన్న బ్రిటిష్ వారి కుటిల నీతిని, నేటి పాలకులు అమలు చేస్తున్నారన్నారు. నాడు విలువైన దేశ సంపదను బ్రిటిష్ వారు తరలించుకుపోగా, నేడు దేశ సంపదను, సహజ వనరులను కొద్దిమందిగా ఉన్న కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. రాజకీయాలలో విలువలు కరువైనాయని, ఫిరాయింపులకు పెద్దపీట వేస్తున్నారని, ఓటుకు నోటు సంస్కృతి వచ్చింద న్నారు.78 ఏళ్లయిన ప్రజల కనీస అవసరాలు అయిన విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, త్రాగునీరు ఒక హక్కుగా ప్రజలకు గ్యారెంటీ చేయబడలేదన్నారు. సగభాగంగా ఉన్న మహిళలు, మైనారిటీలు రెండవ తరగతి పౌరులుగా జీవించవలసిన దుస్థితిని నేటి పాలకులు కల్పించారన్నారు. వేష, భాషలు, తిండిపై ఆంక్షలు పెడుతున్నారన్నారు. 380 రోజులుగా ఢిల్లీలో రైతులు ఆందోళన చేసినా.నాసిక్ నుండి బాంబేకి రైతులు పాదయాత్రలు చేసినా, విశాఖ ఉక్కు పరిరక్షణకై 15 వందల రోజులు రిలే నిరాహార దీక్షలు చేసినా పాలకులు ఏమాత్రం చలించలేదన్నారు. ఈ స్థితిలో ప్రజల హక్కులను కాపాడుకునేందుకు, ప్రజా ఉద్యమాలు బలపడాలని, అందుకు విద్యార్థులు యువకులు ముందుకు నడవాలన్నారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా విద్యారంగంలో ఎన్ని ఆటంకాలు, సవాళ్లు ఎదురైనా పట్టుదల వీడకుండా, అత్యుత్తమ ప్రమాణాలను సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులను ఈ సందర్భంగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ, పండ్లు పంపిణీ



కందుకూరు అస్త్రం ప్రతినిధి : ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా పయనిస్తూశ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ (8341221414) కందుకూరు వారి ఆధ్వర్యంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో గ్రామదేవతల పొంగళ్ళు సందర్భంగానిరాశ్రయులకు,యాచకులకు మజ్జిగ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి పొలపొంగళ్ళ సందర్భంగా ఎండలో ఉన్న యాచకులను గుర్తించి వారికి మజ్జిగ ప్యాకెట్లు అరటికాయలు అందజేయడం ఓ మంచి కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు( ఎల్. ఐ.సి %డ% స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్), విశ్రాంతి ఎస్బిఐ మేనేజర్ పిన్నంరాజు ప్రభాకర్,జరుగుమల్లి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు కోటా కిషోర్, గుర్రం చిన్న అల్లూరయ్య (రామాలయం మెంబర్), గుర్రం రోహిత్ పాల్గొన్నారు.

# ఐపీఎల్ బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు: డి.ఎస్.పి




కందుకూరు అస్త్రం ప్రతినిధి : ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్న కందుకూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ( డి.ఎస్.పి) సిహెచ్ వి బాలసుబ్రమణ్యం హెచ్చరించారు.కందుకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు.గతంలో బెట్టింగులకు పాల్పడిన పాత నేరస్తుల వివరాలను సేకరించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ, తమ భర్తలు కానీ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని, ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు గుర్తించాలి మీ చుట్టుపక్కల ఇండ్లలో గాని, షాపుల్లో గాని లేదా ఏదైనా ప్రదేశంలో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసు వారికితెలియపరచవలెను లేనియెడల సదరు ఇండ్లు, షాపు లేదా ప్రదేశం యొక్క యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి సమాచారం ఎవరిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డయల్ 100/112 కు సమాచారం అందించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.




# అక్రమ మద్యం స్వాధీనం

నాగులుప్పలపాడు అస్త్రం ప్రతినిధి : అమ్మనబ్రోలు గ్రామములో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఏజర్ల యేసుపాదం వద్ద నుండి నాగులుప్పల పాడు ఎస్సై బి శ్రీకాంత్ 25 క్వాటర్ బాటిల్స్, 9 బాటిల్స్ 90 ఎం.ఎల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అగ్రహారం యువత స్ఫూర్తి అభినందనీయం

## స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు



కనిగిరి అస్త్రం ప్రతినిధి : అగ్రహారం హెల్పింగ్ వారియర్స్ బృందం సేవలు మరువలేనివని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు అన్నారు. ఆదివారం కనిగిరి శివారు ప్రాంతం కాశిరెడ్డి కాలనీలో అగ్రహారం యువత, సుధీర్ బాబు ఆధ్వర్యంలో పేదలకు భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ వెలిగండ్ల మండలం కంకణంపాడు అగ్రహారం గ్రామంలోని యువత స్వచ్ఛంద సేవలు చేయాలని సంకల్పంతో ఒక బృందంగా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. స్నేహ హస్తం స్ఫూర్తితో స్వచ్ఛంద సేవలను ప్రారంభించడం,ఆపద సమయంలో రక్త దానం చేయడానికి ముందుకు వస్తామని చెప్పడం లాంటి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినందుకు "అగ్రహారం హెల్పింగ్ వారియర్స్" యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కనిగిరి పరిసర ప్రాంతాల్లో ఫంక్షన్లో సందర్భంగా మిగిలిపోయిన ఆహారాన్ని ఎవరూ అయినా వృధా చేయకూడదని తమకు సమాచారం అందిస్తే పేదలకు వాటిని తీసుకువచ్చి అందజేస్తామని తెలిపారు. తద్వారా భోజనం లేని నిరు పేదలు ఒకపూట భోజనం చేస్తారని అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న పెద్దల సూత్రాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అబ్రహం,అగ్రహారం యువతీ యువకులు పాల్గొన్నారు.

# పిల్లలపై లైంగిక వేధింపులు చేసినవారికి కఠిన శిక్షలు తప్పవు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి




సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆదివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి మాట్లాడుతూ, "18 ఏళ్లలోపు బాలబాలికలపై జరిగే లైంగిక నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. నేరస్తులకు కఠిన శిక్షలు విధించడంతో సమాజంలో భయం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో నేరాలు జరిగితే, వాటిని పంచాయితీల వద్ద సెటిల్ చేయకుండా తప్పక పోలీసులకు తెలియజేయాలని ఆమె హితవు పలికారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి హేమలత మాట్లాడుతూ, "12 సంవత్సరాల లోపు పిల్లలపై నేరాలు చేస్తే కనీసం 20 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుంది. బాధితులను మనోధైర్యంతో పరిశీలించేందుకు ప్రత్యేక ఫోక్సో కోర్టులు కూడా ఉన్నాయని వివరించారు.ఈ సమావేశానికి మండల తహసీల్దార్ రవి అధ్యక్షత వహించగా, న్యాయమూర్తులు బాలాజీ, నిఖిల్ రెడ్డి, సీఐ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



4

సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# అస్త్రం

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రకాశం - బాపట్ల

సోమవారం 24-3-2025



## మండల సమావేశంలో సమస్యలపై చర్చింపు

చీమకుర్తి అస్త్రం ప్రతినిధి: చీమకుర్తి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 23న ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశం మందిరము నందు అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిమండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు ,సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు , ఈ సమావేశము లో 13 శాఖల అభివృద్ధి కార్యక్రమాలను అధ్యక్షులు సమీక్షించారు. సభ్యులు సంబంధిత అధికారులతో సమస్యలను చర్చించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ 28 చేతిపంపులను మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణం చేయుటకు చేయుటకు నిర్ణయించారు.

## కనిగిరి అంజుమన్ కమిటీ అధ్యక్షునిగా అహమ్మద్



కనిగిరి అస్త్రం ప్రతినిధి : కనిగిరి అంజుమన్ కమిటీ అధ్యక్షునిగా అహ్మద్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక షాది ఖానా లో పోలీస్ బందోబస్తు నడుమ ఎన్నికల నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికలో అత్యధికులు అహ్మద్ కు ఓటు వేయడంతో ఆయన ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం యువకులు, స్నేహితులు బాణసంచా కాలుస్తూ సందడి చేశారు. అధ్యక్షునిగా ఎన్నికైన అహమ్మద్ తన మిత్రులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలువగా అహ్మద్ ను అయన శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రోషన్ సంధాని, తమ్మినేని వెంకటరెడ్డి, చింతలపూడి తిరుపాలు, పాతూరు నాగ, కరాటే యాసిన్, అంజి, కిరణ్ పాల్గొన్నారు.

## సాహసమే ఉద్యోగ ఊపిరిగా ఎస్సై శ్రీహరి

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: ప్రతిఘటన ఎదురైనా తగ్గలేదని కొనియాడుతున్న ప్రజలు, అధికారులు.తూర్పు గోదావరి జిల్లారాజమండ్రి రూరల్ లో జరిగిన డబుల్ మర్డర్ కేసులో నిందితుడు పరారౌరవుతున్న సమయంలో ముళ్ళ కంచెలలో పరిగెడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకుంటున్న సందర్భంలో నిందితుడి నుంచి ప్రతిఘటన ఎదురైంది. స్వల్పగాయాలైనప్పటికీ కర్తవ్య నిర్వహణలో ధైర్యసాహసాలు చూపించి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న కొవ్వూరు రూరల్ ఎస్ఐ శ్రీహరిని పలువురు అభినందిస్తున్నారు.



# పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు

### ఎం.ఐ.జి లేఔట్ లో ఎక్కువ మందికి భాగస్వామ్యం... ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చాలా రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ఆ సమస్య నివారణకు పట్టణంలోని పామూరు రోడ్డు సర్కిల్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మహాదేవపురం రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కందుకూరు పట్టణంలో కోట్లాది రూపాయలతో వెచ్చించిన ఎం.ఐ. జి లేఔట్ మిగతా నియోజకవర్గాల కంటే ధరలు అధికంగా ఉన్నందువలన, ధరలను మార్పు చేయాలని మునిసిపల్ శాఖ మంత్రి పి. నారాయణని కోరడం జరిగిందని త్వరలో ప్రజలకు అందుబాటు ధర లోకి తిరిగి ప్లాట్లను తీసుకురావడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా వచ్చిన చెక్కులను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చు చేసిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు. అధికారులకు వచ్చిన కొద్ది నెలలోనే అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకురావటం తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు.వలేటివారిపాలెం మండలం చిన్నమ్మపాలెం గ్రామానికి చెందిన వెన్నపూస వీరాంజనేయులు - **67038** వలేటివారిపాలెం మండలం పోలేనిచెరువు గ్రామానికి చెందిన బోగిరెడ్డి రమణమ్మ - **25000** వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన పెగడ అనంతయ్య - **32255**వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం పంచాయతీకి చెందిన చుండూరి మదనమోహనరావు - **62547**

వలేటివారిపాలెం మండలం కలవల్ల గ్రామానికి చెందిన స్వర్ణ సుశీల - **30028**వలేటివారిపాలెం మండలం కలవల్ల గ్రామానికి చెందిన పచ్చవ ఆదిలక్ష్మమ్మ **162000**లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన వేముల మనో రుత్విక్ - **300000**లింగసముద్రం మండలం వీరరాఘవని కోట గ్రామానికి చెందిన చెరుకూరి బెనర్జీ - **42564**లింగసముద్రం మండలం వీరరాఘవని కోట గ్రామానికి చెందిన కామినేని రమణమ్మ - **157291**

- లింగసముద్రం మండలం వీరరాఘవని కోట గ్రామానికి చెందిన సోమినేని శేషగిరిరావు - **81582**
- లింగసముద్రం మండలం మేదరమెట్ల పాలెం గ్రామానికి చెందిన కూరపాటి మాలకోడయ్య - **21380**
- లింగసముద్రం మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మండవ బాలయ్య - **120583**
- లింగసముద్రం మండలం పెద్దపావని గ్రామానికి చెందిన ముత్తినేని వేద యష్ణవి - **65711**
- కందుకూరు పట్టణంలోని సిపాయిపాలెం కు చెందిన షేక్ అర్మాన్ - **249970**
- కందుకూరు మండలం పలుకూరు పంచాయతీలోని ఉన్నవారిపాలెం గ్రామానికి చెందిన ఉన్నం వెంకట నరసింహం - **98147/-**
- కందుకూరు మండలం నరిశెట్టివారి పాలెం గ్రామానికి చెందినముప్పాళ్ల లక్ష్మమ్మ - **132096**
- కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన గోచిపాతాల యేసోబు **118151**
- కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామానికి చెందిన గుత్తా రామకోటయ్య - **49258**
- గుడ్లూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన బాలరాజు ఏడుకొండలు రాజు - **78070**
- గుడ్లూరు మండలం పూరేటిపల్లి గ్రామానికి చెందిన పువ్వాడి వెంకటేశ్వర్లు - **58783**
- వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన తాటిపర్తి లలితమ్మ(ఎల్ ఓ సి) కి మంజూరైన **100000 /-** విలువైన (ఎల్ఓసి) చెక్కును అందజేశారు.
- ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరు రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు కి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
- ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

కందుకూరు అస్త్రం ప్రతినిధి: సిపిఐ కార్యాలయంలో భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ 94 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ ప్రజాసంఘాల నాయకులు పూమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత చరిత్ర ఉన్నంతవరకు యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూభారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యను ముద్దాడిన యువ కెరటం భగత్ సింగ్ 94వ వర్ధంతి సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి సురేష్ తో పాటు ప్రజాసంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఉరకలేస్తున్న యువ రక్తంతో భారతమాత బానిస సంకెళ్లు తెంచాలని ఏకైక లక్ష్యంతో ఆంగ్లేయులు భారతదేశం నుండి వెళ్లిపోవాలన్న ఏకైక లక్ష్యంతో ఆంగ్లేయులను అదరగొట్టిన భగత్ సింగ్ లాంటి యువ కెరటాలు ప్రస్తుత సమాజానికి ఎంత అవసరమని అన్నారు. భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని నేటి తరం యువతీ, యువకులు పేదల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాషువా



సేవా సంస్థ వ్యవస్థాపకులు ముప్పవరపు కిషోర్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎర్రం శెట్టి ఆనందమోహన్, ఏ ఐ వై ఎఫ్ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి మాధవరావు, సిపిఐ కార్యవర్గ సభ్యులు బొల్లోజుల బాల బ్రహ్మచారి, పెయింటర్స్ బ్రహ్మయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# అటవీ మీద అధికారం ఆదివాసీలకే ఉండాలి:ఆదివాసీ జెఏసి

అల్లూరి జిల్లా, మారేడుమిల్లి, అస్త్రం ప్రతినిధి: అటవీ మీద అధికారం ఆదివాసీలకే ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి డిమాండ్ చేసింది.ఆదివారం రంపచోడవరం డివిజన్ పరిధిలోని మారేడుమిల్లి మండలం దేవరాపల్లిలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జిల్లా కన్వీనర్ రామారావు దొర అధ్యక్షతన జరిగింది.ఆ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అటవీశాఖ ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయని,అవసరాల నిమిత్తం వంటచెరకు అటవీ నుండి తెచ్చుకున్న అటవీ చెక్ పోస్టులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని,కాల్వలలో ఇసుక తెచ్చుకుంటే కాసులు అడుగుతున్నారు లేదంటే కేసులు పెడుతున్నారని,మన్యంలో టూరిజం పేరుతో రిసార్ట్స్ కట్టి ఆదివాసీ సంస్కృతి,సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుస్తున్నాయని,మారేడుమిల్లి అటవీ ప్రాంతం అభయారణ్యం ప్రకటించడంవల్ల ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలు నిర్వాసితులౌతారని,పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని,ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానమే అత్యున్నతమైనది.పీసా చట్టం పార్లమెంట్ తో సమానమని,భూబదాయింపు నిషేధ చట్టం ప్రకారం ప్రభుత్వం కూడా నాన్ ట్రైబల్ అని సమత జడ్జిమెంట్లో సుప్రీం కోర్టు చెప్పిన విషయం గుర్తు చేసారు.ఆదివాసీలకు కావాల్సిన వాటిని పీసా చట్టం ప్రకారం గ్రామసభలో తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు,మొట్టడం రాజబాబు,బంగారు వెంకటేశ్వర్లు,తెల్లం శేఖర్,జాతీయ కమిటీ సలహాదారు పొడియం పండుదొర,రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కాగల శ్రీనివాస్,కొర్ర మల్లేశ్వరరావు,సురేష్,కేశవ్,పల్లాల రాజ్ కుమార్ రెడ్డి,మట్ల కృష్ణారెడ్డి,కారం రామన్న దొర,సర్పంచ్ వెలుగూరి లచ్చిరెడ్డి,మాజీ ఎంపీటీసీ కానెం విజయలక్ష్మి,కత్తుల వెంకటరమణారెడ్డి,శారపు రాజన్న దొర,కత్తుల






రత్నారెడ్డి,ఆదివాసి జేఏసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభ కృష్ణ దొర,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వరప్రసాద్ దొర,కారం శంకురమ్మ,శీలం కృష్ణ,చవలం పద్మావతి,పొడియం లక్ష్మణ్,సోడే రాఘవయ్య,భద్రాచలం దుర్గారెడ్డి కత్తుల ఆది రెడ్డి,కుంజం అగ్గి దొర తదితరులు పాల్గొన్నారు.

5
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం 24 -3-2025

# అభివృద్ధికి ఆమడ దూరంలో పీవీటిజీగ్రామాలు....



## పీవీటిజీ గ్రామాల్లో కనీస సౌకర్యాలు కరువు.

## కలెక్టర్ దృష్టిలో పెడతా... జడ్పీటీసీ గంగరాజు.

అనంతగిరి, మార్చి 23( అస్త్రం ప్రతినిధి): మండలంలోని కొండిభ పంచాయతీ నడిమివలస, దుంబ్రివలస గ్రామాల్లో అనంతగిరి జెడ్పిటిసి దిశారీ గంగరాజు సిపిఎం మండల కార్యదర్శి టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య ఆదివారం పర్యటించి గ్రామాల్లో సమస్యలపై ఆరా తీశారు.జడ్పీటీసీ మాట్లాడుతూ నడిమివలస గ్రామంలో ప్రజలు బురద నీళ్లు తాగటానికి ఉపయోగించడం దుస్థితి. ఏళ్ల తరబడి మంచినీటి ఎద్దడి సమస్య అధికమవుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం గమనర్హం.కనీసం మంచి నీటి సమస్యను అధిగమించే ప్రయత్నం చేయకపోవడం గిరిజనుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. అది పంచాయతీకి చెందిన దుంబ్రిగూడ గ్రామానికి కనీస రోడ్డు సౌకర్యం కూడా ఇప్పటికీ లేదు. ఏళ్ళు తరబడి జీవిస్తున్న గ్రామస్తులకు ప్రభుత్వం గుర్తించి కనీసం ఉపాధి హామీ ఫార్మేషన్ రోడ్డు కూడా నిర్మించకపోవడం దారుణమన్నారు. అనారోగ్యం పాలైతే అధోగతి, డోలిమోత తప్పించి మరో సౌకర్యం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు స్పందించి పి వి టి సి గ్రామాలలో నెలకొన్న సమస్యలు పీవీటి జి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలనిలేని పక్షంలో కలెక్టర్ దృష్టిలో పెడతానని హెచ్చరించారు. కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు దేవన్న, సురేష్, సీతరం, మహీంద్రా, గ్రామస్తులు పాల్గున్నారు.



## అనంతగిరి మండలానికి పదోన్నతిపై కార్యదర్శులు

అనంతగిరి మార్చి 23( అస్త్రం ప్రతినిధి): మైదాన ప్రాంతంలో గ్రేడ్ 5 సెక్రటరీలుగా పనిచేసి ఇటీవలే గ్రేడ్ 4 పదోన్నతులు పొందిన 7 గురు సెక్రటరీలను విశాఖ జిల్లా కలెక్టర్ అనంతగిరి మండలంలో నియమించినట్లు ఎంపీడీఓ ఏవివి కుమార్ ఆదివారం తెలిపారు.1. ఎగువ శోభ పంచాయతీకి షేక్ మౌలాలి.2. బొర్ర- వంతల మోదేశ్వరరావు.3. పైనాంపాడు - ఎస్. గంగాధర రావు.4. జీనబాడు - రొంగలి.రమ్య.5. వెంగడ. కాపుగంటి శ్యామ్ సుందర్.6. రొంపల్లి - జి. లోకేశ్వరి.7. లుంగపర్తి - సుబ్బవరపు ప్రతాప్ లను ఆయా పంచాయతీలకు పంచాయతీ సెక్రెటరీగా నియామక ఉత్తర్వులు విశాఖ జిల్లా కలెక్టర్ జారీ చేశారని ఎంపీడీవో తెలిపారు.

## రైతులు ఆరోగ్యం సంక్షేమం కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్యే ముప్పిడి




కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరులోని లీటరరి క్లబ్ వద్ద ఆదివారం గ్రూనర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోకిసాన్ఊర్జా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో రైతుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మెగా ఉచిత మెడికల్ క్యాంపును శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రూనర్ ఫౌండేషన్ కిసాన్ఊర్జా సంస్థల పరిశ్రమల వలన రైతులకు సంపద యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పరిశ్రమలు రావడానికి కూటమి ప్రాంతం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈ కంపెనీ వేస్ట్ నుండి రైతులకు ఎరువుల తయారు చేస్తుందని కొవ్వూరు నియోజకవర్గ రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మెడికల్ క్యాంపులో ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు పరిశీలించి రైతులకు దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించారు. ఈ మెడికల్ క్యాంప్ లో షుగర్, బీపీ కంటి,దంత ఆర్థోపెటిక్, గైనకాలజిస్ట్, మరియు వివిధ రకాల 30 మంది వైద్యులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ టెస్ట్ ద్వారా ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 400 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జనసేన పట్టణ అధ్యక్షులు గాయత్రి వెంకటేశ్వరరావు, కొవ్వూరు పట్టణ సీఐ విశ్వం గ్రూనర్ కంపెనీ సీఈవో జి గుప్తా, ఈపిఓ అజమాల్ కథట్ ఈపిఓ విశాల్ దినేష్, మేనేజర్ దామిని బిష్ట సిబ్బంది పాల్గొన్నారు.



## నూకాంబిక అమ్మవారి పండగ జాతర కరపత్రాలు విడుదల...

**కే కోటపాడు, అస్త్రం ప్రతినిధి:** ఈనెల 29న జరుగు నూకాంబిక అమ్మవారి జాతర కరపత్రాలను కె. కోటపాడు మాజీ సర్పంచ్ దోకల లక్ష్మీనరసింహ మూర్తి విడుదల చేశారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మండల కేంద్రం కోటపాడు లో అత్యంత భక్తి శ్రద్ధలతో నూకాంబిక కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య పండగ అతి వైభవంగా జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా కోటి వత్తుల దీపారాధన కార్యక్రమం జరుగుతుందని , అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేపడుతున్నట్లు నూకాంబిక ఉత్సవ కమిటీ సభ్యులు వైలెట్ త్రినాథ్, మేడిశెట్టి నానాజీ, సమ్మెంగ అప్పలరాజు తదితరులు తెలిపారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఇ'షాన్‌దార్' రైజర్స్

## సెంచరీ సన్‌రైజర్స్ హైదరాబాద్ 286-6

## రాజస్థాన్‌పై భారీ విజయం

## స్టేడియం అటెండెన్స్ 32,470




ప్లే విత్ ఫైర్'..ఈ ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్‌హైదరాబాద్ స్లోగన్! ఫైర్ కాదురా బాబు ఇది వైల్డ్‌ఫైర్ అంటూ రైజర్స్ బ్యాటర్లు ఉప్పల్‌లో రికార్డుల హోరు సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను చీల్చిచెండాడుతూ సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యుత్తమ స్కోరు (286)ను తమ పేరిట లిఖించుకున్నారు. అభిషేక్‌శర్మ, హెడ్ జోరుతో మొదలైన రైజర్స్ పరుగుల వరద ఇషాన్ కిషన్ ధనాధన్ సెంచరీతో పతాక స్థాయికి చేరుకుంది. రైజర్స్ తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్న పాకెట్ డైనమైట్ ఇషాన్.. ఉప్పల్‌లో రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కండ్లు చెదిరే ఫోర్లు, సిక్స్‌లతో అభిమానులను హోరెత్తించాడు. భారీ లక్ష్యఛేదనలో జురెల్, శాంసన్ అర్ధసెంచరీలతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు. ఈ సీజన్‌లో హైదరాబాద్ తమ ప్రత్యర్థులకు కాస్కోండి అంటూ హెచ్చరికలు పంపి 18వ సీజన్‌ను అదిరిపోయే రికార్డులతో మొదలుపెట్టింది.హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఐపీఎల్-18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదిరిపోయే బోణీ కొట్టింది. నిరుటి సీజన్ జోరును ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తూ భారీ విజయంతో కదంతొక్కింది.ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత ఇషాన్ కిషన్(47 బంతుల్లో 106 నాటౌట్, 11ఫోర్లు, 6సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(31 బంతుల్లో 67, 9ఫోర్లు, 3సిక్స్‌లు) చెలరేగడంతో హైదరాబాద్ 20 ఓవర్లలో 286-6 స్కోరు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యుత్తమ స్కోరు. తుషార్ (3-44), తీక్షణ(2-52) రాణించారు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 242-6 స్కోరుకే పరిమితమైంది. జురెల్(35 బంతుల్లో 70, 5ఫోర్లు, 6సిక్స్‌లు), శాంసన్(37 బంతుల్లో 66, 7ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. సిమ్రన్‌జీత్‌సింగ్ (2-46), హర్షల్‌పటేల్ (2-34) రెండేసి వికెట్లు తీశారు. ఇషాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. రైజర్స్ ధనాధన్:అందరూ ఊహించినట్లుగా గత సీజన్‌కు కొనసాగింపా? అన్నట్లుగా సన్‌రైజర్స్ బ్యాటర్లు ఆది నుంచే వీరవిహారం చేశారు. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బరిలోకి దిగిన రైజర్స్ ఓపెనర్లు అభిషేక్ (11 బంతుల్లో 24, 5 ఫోర్లు), హెడ్.. రాయల్స్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించారు. ఫజుల్లా ఫారుఖీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అభిషేక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో హెడ్ తానేం తక్కువ కాదన్నట్లు బౌండరీలు బాదడంతో రైజర్స్ స్కోరు మొదటి నుంచే రాకెట్ వేగాన్ని తలపించింది. ఫారుఖీ వేసిన 3వ ఓవర్‌లో అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగితే హెడ్ భారీ సిక్స్‌తో విరుచుకుపడ్డాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన తీక్షణ..అభిషేక్‌ను ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అభిషేక్ ఔటయ్యాడని ఊపిరి తీసుకునేంత లోపే ఇషాన్ రూపంలో మరో సునామీ రాయల్స్‌ను ముంచెత్తింది. రెండో బంతి నుంచే దంచుడు మొదలుపెట్టిన ఇషాన్..మళ్లీ వెను దిరిగి చూసుకోలేదు. హెడ్ బాదుడుకు జోఫ్రా ఆర్చర్ బలయ్యాడు. ఐదో ఓవర్లో అతడు వరుస బంతుల్లో 4,6,0,4,4,4తో 23 పరుగులు స్కోరు బోర్డుకు జతచేశాడు. పవర్‌ప్లే పూర్తయ్యే సరికి రైజర్స్ వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది. తుషార్ 10వ ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన హెడ్.. హెట్‌మైర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరుగడంతో 85 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక తన వంతు అన్నట్లు నితీశ్‌కుమార్‌రెడ్డి వచ్చి రావడంతోనే రాయల్స్ బౌలర్లకు ఫోర్‌తో స్వాగతం పలికాడు.

**ఇషాన్ 'పవర్' హిట్టింగ్:**

ఈ సీజన్‌లో తొలిసారి సన్‌రైజర్స్‌కు ఆడుతున్న ఇషాన్‌కిషన్ తన సత్తాఏంటో చేతల్లో చూపెట్టాడు. జాతీయ జట్టులో రీఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న ఈ జార?ండ్ డైనమైట్ పవర్ హిట్టింగ్‌తో అభిమానులను అలరించాడు. ఎక్కడా గేర్ మార్చకుండా ఆడిన ఇషాన్..ఆర్చర్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లతో 25 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇక లాభం లేదనుకుని తీక్షణను తీసుకొచ్చిన కెప్టెన్ పరాగ్ ప్రయత్నం నెరవేరింది. షాట్ ఆడే ప్రయత్నంలో మిడాఫ్‌లో జైస్వాల్ క్యాచ్‌తో నితీశ్ వెనుదిరుగడంతో రైజర్స్ 208-3 స్కోరు చేరింది. దీంతో తక్కువ ఓవర్లలో 200 మార్క్ అందుకున్న జట్టుగా రైజర్స్ నిలిచింది. ఓవైపు వికెట్లు పడుతున్నా..ఇషాన్ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా నింపాదిగా బ్యాటింగ్ కొనసాగించాడు. మరోవైపు క్రీజులోకి వచ్చిన క్లాసెన్ (34)..కిషన్‌కు జత కలువడంతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. ఆర్చర్ 18వ ఓవర్‌లో క్లాసెన్ 4, 4, 4, 4 బాదితే కిషన్ మరో ఫోర్‌తో 23 పరుగులు జతకలిశాయి. సందీప్‌శర్మ 19వ ఓవర్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరుగగా, వరుసగా రెండు సిక్స్‌లతో ఇషాన్ రైజర్స్ అరంగేట్రం మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. 2016 నుంచి ఐపీఎల్ ఆడుతున్న ఇషాన్‌కు ఈ లీగ్‌లో ఇదే తొలి శతకం. గతంలో అతడి అత్యుత్తమ స్కోరు 99. జురెల్,

**శాంసన్ పోరాడినా..**

భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు సరైన శుభారంభం దక్కలేదు. 24 పరుగులకే జైస్వాల్(1), కెప్టెన్ పరాగ్(4) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ క్రమంలో జురెల్, శాంసన్..రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరూ దూకుడే లక్ష్యంగా ఆడుతూ లక్ష్యాన్ని అంతకంతకు కరిగించే ప్రయత్నం చేశారు. భారీ షాట్లతో విరుచుకుపడుతూ అభిమాలను అలరించారు.